# కాంగ్రెస్‌కు ఓటేస్తే టార్చ్‌లైట్ కొనుక్కోవాల్సిందే..

- సంక్షేమ పథకాలను కూడా ఆ పార్టీ నేతలు ఓర్వడం లేదు
- ఎంపీగా గెలిచి 'బండి' చేసిందేమీలేదు
- ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- వేములవాడలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి ప్రచారం



వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు

వేములవాడ, అక్టోబర్ 19: మూడు గంటలే కరెంటు చాలంటున్న రేవంత్‌రెడ్డి మాటలు వింటుంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే టార్చ్‌లైట్ కొనుక్కునే పరిస్థితి వస్తుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొని అనంతరం ఆత్మీయ సభలో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ 2009లో ప్రకటించి ఎందుకు వెనక్కి తీసుకుందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలోని 32పార్టీలతో మాట్లాడి 28పార్టీలను ఒప్పించి తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ రోజు ఒక్క నాయకుడు మాట్లాడలేదు కానీ ఈ రోజు మాత్రం తెలంగాణ ఇచ్చిన పార్టీగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బొగ్గు మనది నీళ్లు మనది కరెంట్ మాత్రం ఆంధ్రుల చేతుల్లో ఉండేదని, చివరకు తెలంగాణ ఏర్పడితే కరెంటు ఉండదని విమర్శించిన నాయకులకు ఈరోజు 24 గంటల విద్యుత్ ఇస్తూ తగిన బుద్ధి చెప్పిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలని మాట్లాడడం ప్రజలు గమనించాలన్నారు. చివరకు పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కూడా ఓర్వలేని దుస్థితిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం అని ఓటు వాడికి గెలిచిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వేములవాడ పట్టణానికి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా తేలేదని విమర్శించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్‌కు 1000 కోట్ల రూపాయల నిధులు తెచ్చానని చెప్పారు. 23కోట్ల రూపాయలతో సిరిసిల్ల ఇంటర్‌నేషన్ డ్రైవింగ్ స్కూల్‌ను తెచ్చానన్నారు. అన్ని విధాలుగా స్థిరపడి అనేక సేవా రంగాల్లో ఉన్న మన అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ పదేళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా రెండుసార్లు ఆలయ చైర్మన్ గా ఉన్న ఆది శ్రీనివాస్ ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై కట్టుబడి ఉందని ఇందులో భాగంగానే ఇప్పటికే 33 ఎకరాల స్థలం సేకరించడమే కాకుండా అభివృద్ధి కూడా నిధులు మంజూరు చేసి అంచలంచలుగా అభివృద్ధికి పాటుపడుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు, రోస్కుల రవి, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాస రావు, బింగి మహేశ్, అజయ్, గోలి మహేశ్, నాయకులు భాస్కర్ రావు, ప్రసాద్‌రావు, గడ్డం హన్మాండ్లు, శ్రీకాంత్‌గౌడ్, రామారావు, పీర్ మహ్మద్ తదితరులు ఉన్నారు.

# బీడీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తా



బీడీ టేకేదారుల మద్దతు కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- బీడీ టేకేదారులతో వేములవాడలో సమావేశం

వేములవాడ, అక్టోబర్ 29: నియోజకవర్గంలోని బీడీ కార్మికులు, టేకేదారుల సమస్య పరిష్కారానికి తాను పూర్తిగా బాధ్యత వహిస్తానని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని బీడీ టేకేదారులతో వేములవాడలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టేకేదారులు ఎదుర్కొంటున్న పీఎఫ్, పెన్షన్ వంటి అంశాలపై తనకు పూర్తిగా అవగాహన ఉందన్నారు. రాష్ట్రంలోని బీడీ కార్మికులపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతూ బీడీ కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందన్నారు. సీఎం కేసీఆర్ మాత్రమే ప్రతి కార్మికుడిని, టేకేదారులకు న్యాయం జరిగేలా పీఎఫ్, పెన్షన్ల ఇస్తున్నారన్నారు. అక్కడక్కడ 2014 కటాఫ్ తేదీకి సంబంధించిన సమస్యలు ఉన్నాయని, వాటన్నింటిని తాను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో బీడీ కార్మికులు, టేకేదారులు వివక్షకు గురైనట్లు చెప్పారు. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపిందన్నారు. అనంతరం తమ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కు తెలియజేస్తున్నట్లు టేకేదారుల సంఘం నాయకులు ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా టేకేదారుల సంఘం ప్రధాన కార్యదర్శి గుడ్ల మైసయ్య, మండలాల అధ్యక్షులు కొక్కుల వేణు, మచ్చ ప్రకాశ్, బాపురావు, శేఖర్, నాగరాజు, రవి, మల్లేశం, ప్రతాప్‌రెడ్డి, బాలరాజు, టేకేదారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన బీడీ టేకేదారులు, కార్మికులు



వేములవాడ రాజన్న ఆలయానికి పాదయాత్రగా బయలుదేరిన రాజన్నపేట బీఆర్ఎస్ కార్యకర్తలు

# రామన్నకు భారీ మెజార్టీ రావాలని..

- రాజన్నపేట నుంచి రాజన్న ఆలయానికి బీఆర్ఎస్ నాయకుల పాదయాత్ర

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 29: సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి భారీ మెజార్టీ సాధించాలని రాజన్నపేట శివాలయం నుంచి వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఆదివారం రాజన్నపేట నుంచి బయలుదేరి వేములవాడకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పలు గ్రామాల మీదుగా పాదయాత్ర చేస్తుండగా, కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు చెప్పడం సంతోషాన్ని కలిగించిందని నాయకులు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు నమిలికొండ శ్రీనివాస్, ఎరుపుల స్వామి, నమిలికొండ నర్సింహులు, పొందుర్తి ఉమేశ్, శరత్, దండెం మైసయ్య, తదితరులు ఉన్నారు.

# లక్ష మెజార్టీతో గెలువాలని..

- మంత్రి కేటీఆర్‌కు నామినేషన్ ఫీజు రూ.10,116 అందజేత
- అభిమానం చాటుకున్న వికాస్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు

సిరిసిల్ల/సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 29: మంత్రి కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో గెలువాలని కోరుతూ సిరిసిల్ల వికాస్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు రూ.10,116 నామినేషన్ ఫీజు అందజేసి వారి అభిమానాన్ని చాటారు. వికాస్ డిగ్రీ, పిజీ కళాశాల విద్యార్థులు కలిసి సేకరించిన నగదును ఆదివారం ప్రగతి భవన్‌లో సిరిసిల్ల బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు షేక్ సిఖిందర్ ద్వారా మంత్రి కేటీఆర్‌కు అందించారు. ఇక్కడ బీఆర్ఎస్వీ నాయకుడు సయ్యద్ అఫ్రోజ్, కోమ్ము రాజు, చందు, శ్రీనివాస్, పవన్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# బీజేపీ కాంగ్రెస్ రెండూ తోడుదొంగలే



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమ నేత దరువు ఎల్లన్న

- పైసలున్నోళ్లకే టికెట్లు ఇస్తున్నయి
- విద్యార్థి నాయకులను వాడుకొని వదిలేసిండ్రు
- తెలంగాణ ఉద్యమకారుడు దరువు ఎల్లన్న

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 29: బీజేపీ కాంగ్రెస్ రెండూ తోడుదొంగలేనని.. అమరవీరుల సాక్షిగా విద్యార్థి నాయకులను వాడుకొని వదిలేసింర్రు.. అని తెలంగాణ ఉద్యమ నాయకుడు దరువు ఎల్ల న్న విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వార్థపరుల బోగాలతో సాగుతున్నది బీజేపీ అని ఆరోపించారు. ఎన్నికల సమయంలో పైసలున్నోళ్లకు మాత్రమే టికెట్లు ఇస్తున్నారని, ప్రజాసేవ చేయాలనుకునే వారికి ఇవ్వడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ చేతిలో తాను స్వయంగా అన్యాయానికి గురైనట్లు చెప్పారు. ఎన్నికల సమయం వరకు విద్యార్థి ఉద్యమ నాయకులతో పని చేయించుకుని, టికెట్లు కేటాయించే సమయానికి నిరాకరిస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి ఉద్యమాల మీద కాంగ్రెస్ పార్టీకి గౌరవంలేదన్నారు. అమరుల ఆశయాలు నెరవేర్చాలని విద్యార్థి నాయకులు కాం గ్రెస్, బీజేపీలో ఉన్నారని, కానీ ఈ రెండు పార్టీలలో ఒక్క విద్యార్థి నాయకుడికి టికెట్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో పని చేసిన ఎంతో మంది కాంగ్రెస్, బీజేపీలో ఉన్నారని వారందరిపై ఎన్నో కేసులు ఉన్నాయని, వారిలో ఒక్కరికైనా టికెట్లు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థి నాయకులారా గమనించండి.. మనకే న్యాయం చేయలేని పార్టీలు ప్రజలకు ఏం లాభం చేస్తా యో.. ప్రశ్నించుకోవాలన్నారు. విద్యార్థి ఉద్యమ నాయకులందరూ మేల్కొని ప్రజాక్షేత్రంలోకి వచ్చిన ఉద్యమకారులను అక్కున చేర్చుకునే పార్టీకే మనం మద్దతునివ్వాలని పిలుపునిచ్చారు. జాతీయ పార్టీల పేరున చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాబోయే రోజుల్లో తెలంగా ణ ఉద్యమం మాదిరిగా, అందరం ఒకే జెండా కింద పని చేసే రోజులు వచ్చాయన్నారు. జై తెలంగాణ నినాదాన్ని గుండెకు హత్తుకుని పని చేద్దామన్నారు. పనిచేసిన నాయకులను గుర్తించలేని కాం గ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెబుదామన్నారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరే దిశగా మనం ముం దుకుసాగాల్సిన అవసరం ఉందని చెప్పారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT VEMULAWADA
L.A. No. 197 OF 2023
IN
O.S. No. 03 OF 2023

Between:
Juttu Thirupathi ...Pet/Plaintiff
Versus
Juttu Anjaiah & Others ...Res/Defendants
To.
Juttu Anjaiah s/o late Ailaiah, aged 42 years, occ: Agriculture, R/o Korem (v) of Boinipelli Mandal, District. Rajanna Sircilla
...the res/defendant No.1

Whereas, the petitioner has filed a application U/O 39 Rule 1 & 2 of CPC against you, copy of the same is sent here with.Take notice that the said petition is posted to 1st November, 2023 for your counter and enquiry. In case of default the petition will be heard and determined in your absence.
// BY ORDER//
Sd/- SUJEEVAN SANTI
Advocate, Vemulawada

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT VEMULAWADA
O. S. No. 03 OF 2023

Between:
Juttu Thirupathi ...Plaintiff
Versus
Juttu Anjaiah & Others ...Defendants
To
Juttu Anjaiah, s/o: late Ailaiah, aged 42 years, occ: Agriculture, R/o Korem (v) of Boinipelli Mandal, District: Rajanna Sircilla
...the defendant No.1

Whereas, the plaintiff above named has instituted a suit against you, for partition and separate possession over the suit schedule properties vide plaint copy attached here with You are hereby, summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all to material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on 1st day of November, 2023 at 10-30 AM to answer true claim and you are directed to produce on that day with all the relevant documents upon which you intend to relay in support of your defense. Take summon that day all the default of your appearance on that day, the suit will be heard and determined in your absence.
// BY ORDER/
Sd/- SUJEEVAN SANTI
Advocate, Vemulawada